తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice
వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

01-08-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 174

PUBLISHED FROM HYDERABAD  పేజీలు-8  వెల:రూ.4 /–



తెలుగు దినపత్రిక
సిరి
People's Voice  వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575


# అధికారులపై సీఎండీ ఆగ్రహం!

- తప్పుడు ప్రకటనలపై మందలించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ

- విచారణ లేకుండా ప్రకటన ఎలా ఇస్తారని మేడ్చల్ సీఈపై ఫైర్
- పత్రికల కథనాలపై ఇక విచారణ లేకుండా ప్రకటనలివ్వొద్దు
- పీఆర్ఓను ఆదేశించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్

**హైదరాబాద్, జులై31 (సిరి న్యూస్):**
సంగారెడ్డి సర్కిల్ పరిధిలోని ఇస్నాపూర్ సబ్ డివిజన్ కేంద్రంగా జరిగిన అక్రమాలపై 'సిరి' దినపత్రికలో రాసిన కథనంపై టీజీఎస్పీడీసీఎల్ పీఆర్ఓ పేరున విడుదలైన ప్రకటన విద్యుత్ శాఖలో పెను దుమారానికి దారి తీసింది. "కాసుల కోసం అంచనా కోటి తగ్గింది " అనే శీర్షికన సిరి' దినపత్రికలో వచ్చిన కథనం అవాస్తవమంటూ టీజీఎస్పీడీసీఎల్ ప్రకటించడం, ఆ వెంటనే వాస్తవాన్ని పక్కా ఆధారాలతో 'సీఎండీ గారు ఇదిగో సాక్ష్యం' అవినీతి అధికారిపై చర్యలు తీసుకోండి అనే శీర్షికన శుక్రవారం ప్రచురించడం జరిగింది. వాస్తవానికి అక్కడ అంచనాల తగ్గింపు వల్ల టీజీఎస్పీడీసీఎల్‌కి భారీగా ఆర్థిక నష్టం జరిగిందన్నది వార్త సారాంశం. కానీ అందుకు భిన్నంగా వాస్తవాలను క్షేత్రస్థాయిలో విచారించకుండా మేడ్చల్ జోన్ చీఫ్ ఇంజనీర్ రమేష్ 'సిరి' కథనం అవాస్తవమని పీఆర్ఓతో ప్రకటన చేయించడంపై టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఒక వార్త వస్తే విచారించాలి లేదా వాస్తవం ఏంటో నిర్ధారణ అయ్యే వరకు







# డ్యామేజ్ కంట్రోల్ ఫార్ములా

- కేటీఆర్‌పై నమోదైన ఆరోపణలపై బీఆర్ఎస్ కొత్త వ్యూహం
- ఫార్ములా-ఈ కేసులో నష్ట నివారణకు రివర్స్ అటాక్..
- సోషల్ మీడియా వేదికగా ఆరోపణలకు కౌంటర్లు
- రాజకీయ ఉద్దేశాలతోనే కేసు నమోదు చేశారంటూ ఎదురుదాడి
- హైదరాబాద్ బ్రాండ్ విలువ పెంచేందుకే 'ఫార్ములా-ఈ రేస్' అంటూ వివరణ
- ప్రజాభిప్రాయాన్ని మార్చేందుకు సోషల్ మీడియా ప్రచారానికి ప్రాధాన్యం

3



## నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరైన కేటీఆర్



- ఫార్ములా ఈ రేస్ కేసు తదుపరి విచారణ 25కు వాయిదా

**హైదరాబాద్,జూలై 31 :**
ఫార్ములాఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ

మిగతా 3వ పేజీలో..



## భద్రాచలం వద్ద వేగంగా పెరుగుతున్న గోదావరి

- మొదటి ప్రమాద హెచ్చరికను దాటిన ప్రవాహం
- సాయంత్రానికి 50 అడుగులు చేరుకునే అవకాశం
- లోతట్టు ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు

2

## ఆగస్టు చివరి వారంలో ఇందిరమ్మ టవర్స్ కు శ్రీకారం

- టెండర్ ప్రక్రియ ప్రారంభం
- మరో నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తి
- ఆధార్ ఒక్కటే కాదు.. నివాస ధ్రువీకరణకు పలు పత్రాలు చెల్లుబాటు
- ఇల్లు రాకపోతే ₹10 వేల ఈఎండీ వంద శాతం తిరిగి చెల్లింపు
- రెవెన్యూ మంత్రి పొంగులేటి

3





## ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్‌ను బలోపేతం చేయాలి

- సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన ట్రస్ట్ సమావేశం
- చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్ష
- ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీల ఏర్పాటు చేయాలని నిర్ణయం
- అత్యవసర వైద్య సహాయానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి

2

## ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వాన్ని సహించం

- కంపెనీల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి
- లక్ష్య సాధనలో విఫలమైన కంపెనీలపై కఠిన చర్యలు తప్పవు
- ఆయిల్ ఫెడ్‌కూ మినహాయింపు లేదు : మంత్రి తుమ్మల

3

## అధికారిక లాంఛనాలతో పెద్ది అంత్యక్రియలు

- జనహృదయ నేతకు కన్నీటి వీడ్కోలు.. నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు
- మంత్రి సీతక్క, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు నేతల నివాళి
- వేలాది మంది అభిమానుల మధ్య నల్లబెల్లిలో అంతిమయాత్ర
- ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే
- తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

3



పెద్ది సుదర్శన్‌రెడ్డి చిరస్మరణీయుడు

3



## హద్దులు దాటితే కఠిన చర్యలు

- పోలీస్ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు
- ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో నిష్పాక్షిక విచారణకు హామీ
- వివాదాస్పద అధికారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు
- ఇప్పటికే పలువురు అధికారులపై సస్పెన్షన్ చర్యలు
- సీపీ సజ్జనార్

3

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలి

- వెలువడిన హైకోర్టు ఉత్తర్వులు




**హైదరాబాద్,జూలై 31 :**
హైడ్రా శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలన్న హైకోర్టు

మిగతా 3వ పేజీలో..



## రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఊరట

- ఈ-కేవైసీ గడువు పొడిగింపు..
- ఆగస్టు 31 వరకు అవకాశం
- మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ
- ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ కోటా బియ్యం ఒకేసారి అందజేత

3




## మరోమారు 'సర్' గడువు పొడిగింపు

- మరో వారం రోజులు పొడిస్తూ ఈసీ ఆదేశాలు
- ఆగస్ట్ 10 వరకు పొడిగించినట్లు వెల్లడి

2



# పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు..
# ఆ బాధ్యత టామ్‌కామ్‌దే

- స్కిల్ వర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి
- ఏటీసీల్లో అత్యాధునిక కోర్సులకు ప్రాధాన్యం
- డిమాండ్‌కు తగినట్లు నర్సింగ్ కళాశాలల ఏర్పాటు
- శక్తి శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్ :**

విదేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాలతోపాటు ఉద్యోగార్థులకు అవసరమైన పాస్‌పోర్టు, ఆయా దేశాల్లో వారికి ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను టామ్‌కాం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. శక్తి శాఖపై ఆ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్య ప్రాచ్య దేశాలకు వెళ్తుంటారని, ఈ క్రమంలో వారు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బందిపడుతున్నారని సీఎం తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి టామ్‌కాం పాస్‌పోర్టులు ఇప్పించడంతోపాటు వారు వెళ్లే దేశాల్లోని మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. విదేశీ కంపెనీలతో టామ్‌కాం ఒప్పందం చేసుకోవడం ద్వారా అక్కడకు వెళ్లిన వారికి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చర్చలు జరపడానికి, వారికి న్యాయం చేయడానికి వీలుంటుందని అభిప్రాయపడ్డారు. కార్మికులను విదేశాలకు తరలించే ఏజెంట్ల వివరాలు సేకరించి వారు పంపించే ప్రతీ వ్యక్తి వివరాలు నమోదు చేయాలని సీఎం సూచించారు. ఈ వ్యవహారాల పర్యవేక్షణకు టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని తెలిపారు. ఉద్యోగార్థులకు లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇప్పించాలన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. జర్మనీ, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలన్నారు. విదేశీ భాషలు నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితోపాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ ప్రాంగణంలో రీలొకేటెడ్ చెట్లను నాటాలని సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లే బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందేవారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఓ వైపు చదువుకుంటూనే మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుందని, భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారని అన్నారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. ఈవీల వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటి సర్వీసింగ్ చేయగలిగిన వారు అవసరమన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భారీగా పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ కోర్సు ఉండాలని సీఎం సూచించారు. దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందని, అందుకు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు సీఎం తెలిపారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, శక్తి కార్యదర్శి హరిచందన, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ నిర్మలా కాంతి వెస్లీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద వేగంగా పెరుగుతున్న గోదావరి

**భద్రాచలం, జూలై 31, సిరి న్యూస్:**

భద్రాచలం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది. ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక దాటగా సాయంత్రం వరకు 50 అడుగులకు పెరిగే అవకాశం వున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతున్నది. గురువారం సాయంత్రానికి 28 అడుగులు ఉన్న నీటిమట్టం శుక్రవారం ఉదయం 41 అడుగులకు చేరుకుంది. ఇది వేగంగా పెరుగుతూ 10 గంటల సమయంలో 43 అడుగులు దాటి 9,74,666 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.

మధ్యాహ్నానికి 45 అడుగులకు చేరుకుంది. కల్యాణకట్ట, స్నాన ఘట్టాలు పూర్తిగా మునిగిపోయాయి. 48 అడుగులకు చేరుకుంటే అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. కాగా, ఎగువ ప్రాంతంలోని సమ్మక్క సారక్క బ్యారేజ్, ఇంద్రావతి, ప్రాణహిత ప్రాజెక్టు నుండి దిగువ ప్రాంతానికి భారీగా వరద నీరు విడుదల చేస్తున్నారు. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతున్నది. ఈరోజు సాయంత్రానికి 50 అడుగులు వచ్చే అవకాశం ఉన్నట్లు సిడబ్ల్యుసి అధికారులు చెబుతున్నారు. గోదావరి నీటిమట్టం వేగంగా పెరగటంతో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికార వర్గాలు సూచించాయి. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేవిధంగా అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ, విపత్తు నిర్వహణ అధికారులు సిద్ధంగా ఉన్నారు. ప్రజలు ఎవరూ కూడా గోదావరి వైపు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు.

**కాళేశ్వరం వద్ద ఉధృతి**

కాళేశ్వరం : ఎగువ ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం 9 గంటలకు సీడబ్ల్యూసీ కాళేశ్వరం స్టేషన్ వద్ద గోదావరి నీటిమట్టం 11.50 మీటర్లకు చేరింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వాతావరణం మేఘావృతమై ఉంది. మేడిగడ్డలోని లక్ష్మీ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 96.40 మీటర్లు నమోదైంది. బ్యారేజ్ వద్ద మొత్తం 8,35,800 క్యూసెక్కుల వరద ప్రవాహం ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లోగా కొనసాగుతుండగా, వరద నీటిని దిగువకు విడుదల చేసేందుకు 85 గేట్లను పూర్తిగా ఎత్తి ఉంచారు. ప్రస్తుతం గోదావరి నది బ్యారేజ్ వద్ద ఫ్రీ ఫ్లో పరిస్థితిలో ప్రవహిస్తోంది. కాళేశ్వరం వద్ద హెచ్చరికస్థాయి 12.210 మీటర్లు, ప్రమాదస్థాయి 13.460 మీటర్లుగా ఉండటంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.



# అధికారులపై సీఎండీ ఆగ్రహం!

**మొదటిపేజీ తరువాయి**

వేచి చూడాలి తప్ప, అంతేకానీ ఒక పత్రిక విశ్వసనీయతనే ప్రశ్నిస్తూ ఎలా ప్రకటన ఇస్తారని ప్రశ్నించారు. అక్కడ తప్పు జరిగిందని ఆధారాలతో చూపించారని, ఇప్పుడు ఆ వార్తకు సమాధానం ఏమి ఇస్తారని మేడ్చల్ జోన్ సీఈ రమేష్‌ను గట్టిగానే మందలించినట్లు తెలిసింది. ఇక నుండి క్షేత్రస్థాయి విచారణ లేకుండా, తన దృష్టికి తేకుండా ఎలాంటి ప్రకటనలు ఇవ్వవద్దని పీఆర్ఓతో పాటు అధికారులను సీఎండీ ఆదేశించారు.

**మేడ్చల్ సీఈ అవాస్తవాల వెనుక దాగిన రహస్యం**

సంగారెడ్డి సర్కిల్ జోనల్ అధికారి అయిన మేడ్చల్ జోన్ చీఫ్ ఇంజనీర్ రమేష్ తప్పుడు ప్రకటన వెనుక బలమైన కారణాలు ఉన్నట్లు తెలిసింది. ఇస్నాపూర్ సంఘటనపై ఆగమేఘాలమీద ప్రకటన ఇవ్వాలిసిన అవసరం ఏంటి? సీఎండీ కి సైతం కనీస సమాచారం లేకుండా పిఆర్ఓ తో ఎలా ప్రకటన చేయించారు. అబద్దాన్ని నిజం చేసేందుకు గల బలమైన కారణమేంటి అన్నది తేలాల్సి ఉంది.అక్కడ అంచనాల తారుమారుకు సంబంధించి పూర్తి సమాచారం ఉన్నప్పటికీ, తన వద్ద ఉన్న అంచనా మంజూరు ప్రాతిపదికనే ఆయన ఉన్నతాధికారులకు చెప్పారట. అంటే టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో అంచనాలనేవి మంజూరుకు ముందు ఎలాగైనా వేయొచ్చు, మంజూరు అయ్యాక ఉన్న అంచనాలే వాస్తవాలన్నట్టు చిత్రీకరించడం దేనికి సంకేతం? ఈ ప్రకటనల వెనుక దాగి ఉన్న బలమైన కారణమేంటన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. మూడు సర్కిళ్లకు జోనల్ అధికారైన సీఈ రమేష్‌కు ఇంత పెద్ద కుంభకోణంపై అవగాహన లేదంటే ఎవరూ నమ్మలేకపోతున్నారు.

**ఆ ప్రకటన వెనక మాజీ మేడ్చల్ సిఈ పాత్రేంటి?**

ఇస్నాపూర్ సబ్ డివిజన్‌కు సంబంధించిన వాలెంటిస్ లాబొరేటరీస్‌కు అదనపు లోడ్ అంచనా తగ్గించడానికి సంబంధించి అప్పటి మేడ్చల్ జోన్ సీఈ కామేష్ పాత్ర ఉందన్న తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. మొదట వచ్చిన భారీ అంచనా గనుక ఉంటే అది మంజూరు కోసం డైరెక్టర్ (కమర్షియల్) వద్దకు వెళ్తుంది. అదే అంచనాను రూ. 30 లక్షల లోపు తగ్గిస్తే తన స్థాయిలోనే నేరుగా మంజూరు చేయవచ్చన్న ఆలోచనతోనే ఈ కుదింపు ప్రక్రియ జరిగినట్లు తెలిసింది. అప్పట్లో అంచనాను రూ. 27 లక్షల పైచిలుకు మంజూరు చేసిన అప్పటి సీఈ ,అమలులో ఉన్న నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రతిపాదన ఉందని తెలిసి కూడా మంజూరి చేసారని తెలిసింది .ఇప్పుడు కూడా ఆ అంచనా అప్పట్లో మంజూరి ఇచ్చిన అధికారే మళ్లీ మేడ్చల్ జోన్ సీఈ రమేష్, ఇస్నాపూర్ ఏడీఈతో సమన్వయం చేసుకుని, పాత తప్పులను కప్పిపుచ్చి అబద్ధాన్ని నమ్మించడంలో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం లభించింది. ఇందులో ప్రమేయం ఉన్న అందరి పాత్రపై ఉన్నత స్థాయి విచారణ తప్పదని తేలడంతో, అబద్ధాన్ని నిజం చేసేందుకు నాటి అధికారులు శతవిధాలా ప్రయత్నించినట్లు విశ్వసనీయ సమాచారం.

**పత్రికలపై ప్రకటనలు చేసేప్పుడు ఆలోచించండి..**

విద్యుత్ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఏదైనా వార్త వస్తే క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవాలను సమగ్రంగా విచారించి, అందులో తేలిన నిజాన్ని మాత్రమే వెల్లడించాలి. కానీ సంగారెడ్డి సర్కిల్ ఇస్నాపూర్ సంఘటనలో ఏకపక్ష నిర్ణయం మూలంగా ఇప్పుడు మాత్ర సంస్థకు తీవ్ర చెడ్డ పేరు వచ్చింది. మేడ్చల్ జోన్ సిఈ రమేష్. రాజకీయ నాయకుడిలా తొందరపడి ప్రకటనలిప్పించి తప్పుడు పనులకు సైతం వత్తాసు పలకడంపై విద్యుత్ శాఖ వర్గాలే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. సీఈ ఇచ్చిన తప్పుడు సమాచారం మూలంగానే మొదటి ప్రకటన వెలువడిందని తెలిసింది. టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ అత్యంత నిబద్ధత గల అధికారిగా సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుండగా, అలాంటి అధికారికి సైతం కనీస సమాచారం ఇవ్వకుండా సీఈ రమేష్ తప్పుడు నివేదికలు అందించడంపై ఇప్పుడు విద్యుత్ శాఖలో సర్వత్రా చర్చ జరుగుతోంది.

# తెలంగాణకు రండి.. పెట్టుబడులు పెట్టండి

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్ :**

వివిధ రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ సురక్షిత స్థానమని, తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఉత్తర భారత ప్రతినిధులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ప్రజా ప్రభుత్వం పెట్టుబడులకు రక్షణగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు శుక్రవా రం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్నట్లే సీఐఐ కూడా 130 ఏళ్ల నుంచి విజయవంతంగా కొనసాగుతోందన్నారు. తెలంగాణ బిడ్డ పి.వి.నరసింహారావు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ ఫలితాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు మారినా తెలంగాణలో పారిశ్రామిక విధానాలను మార్చడం లేదని సీఎం అన్నారు. 1994 నుంచి 2004 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు అనేక పెట్టుబడులను ఆకర్షించారని, బిల్ గేట్స్, బిల్ క్లింటన్ వంటి దిగ్గజాలను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని సీఎం గుర్తు చేశారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలనలో అంతర్జాతయ ఎయిర్‌పోర్టు, అవుటర్ రింగ్ రోడ్డు, ఫార్మా, ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయన్నారు. 2014 నుంచి 2023 వరకు బీఆరఎస్ పాలనలో వాళ్లు కొన్ని పాలసీలు తీసుకొచ్చారని, వాటిని కొనసాగిస్తూనే తాము సరికొత్త పాలసీలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ లేదని, నాయకులు ఎవరైనా, పార్టీ ఏదైనా మంచి పాలసీ తీసుకొస్తే అది కొనసాగుతోందన్నారు. తమ పారిశ్రామిక విధానాలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని, మంచి ప్రతిపాదనలతో వచ్చిన వారికి ప్రోత్సాహకాలు ఇస్తున్నామని సీఎం తెలిపారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలనేది తమ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 పాలసీని గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించామన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, అది 10 శాతంగా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం వెల్లడించారు. కాలుష్యంతో దిల్లీ, వర్షాలతో ముంబయి, ట్రాఫిక్ కష్టాలతో బెంగళూరు, ప్రకృతి వైపరీత్యాలతో చెన్నై సతమవుతున్నాయని, ఈ నేపథ్యంలో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించామని సీఎం తెలిపారు. ప్యూర్, రేర్ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములు ఇవ్వడంతోపాటు ఇతర వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మించనున్నామని, విభాగాల వారీగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని సీఎం వివరించారు. వరంగల్, ఆదిలాబాద్‌లలో ఎయిర్‌పోర్టుల నిర్మాణాలకు కేంద్రం అనుమతి తెలిపిందని, ఏడు బుల్లెట్ ట్రైన్లను కేంద్రం ప్రకటిస్తే మ□డు తెలంగాణకు వచ్చాయని, శంషాబాద్ నుంచి చెన్నై, శంషాబాద్ నుంచి పూణె, శంషాబాద్ నుంచి బెంగళూరు బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయని చెప్పారు. పొరుగు రాష్ట్రాలతో పోటీ పడదల్చుకోలేదని, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీ పడి చైనా ం కంట్రీగా తెలంగాణను నిలపడమే తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2037 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టిన దానికి రెట్టింపు ఆదాయం వస్తుందని సీఎం అన్నారు. పారిశ్రామికవేత్తలు తమకు ఏం కావాలో చెబితే ఆ వసతులు కల్పిస్తామన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిత్యం అందుబాటులో ఉంటారని, పరిశ్రమల శాఖ మంత్రి ప్రతి రెండు నెలలకోసారి, తాను ప్రతి మూడు నెలలకొకసారి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని సీఎం తెలిపారు.

ఏఐ సునామీతో వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని, దాంతో తాము నైపుణ్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పామని, దేశంలోనే తమది బెస్ట్ స్కిల్ యూనివర్సిటీ అని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని, అందులో శిక్షణ పొందిన వారికి 100 శాతం ఉద్యోగాలు వచ్చాయని సీఎం తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులనే బోధిస్తున్నామన్నారు. ఇక్కడి జీసీసీల్లో 200 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయని, అమెజాన్ తన డేటా సెంటర్లపై రూ.లక్ష కోట్ల పెట్టుబడి, అదాన్ రూ.35 వేల కోట్లు డేటా సెంటర్‌పైన పెట్టుబడి పెడుతోందని సీఎం తెలిపారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, సీఐఐ నార్తర్న్ రీజియన్ వైస్ చైర్మన్ శారదా సూరి మార్వా, ప్రతినిధులు కృష్ణ బోధనపు, గౌరవ్ మహేశ్వరి, వనిత దాట్ల, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వినోద్ కెబాప్న తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర విధానాలకు ఆకర్షితులమయ్యాం : పునీత్ కౌరా, సీఐఐ నార్తర్న్ రీజియన్ చైర్మన్**

తెలంగాణ పారిశ్రామిక విధానాలు చాలా బాగున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, ఇస్తున్న మద్దతుతో జీసీసీలు హైదరాబాద్‌కు వరుస కడుతున్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఇక్కడ ఉంది. మౌలిక వసతులు, ప్రభుత్వ సహాయ సహకారాలు మెరుగ్గా ఉండడంతోనే సమావేశానికి హైదరాబాద్‌ను ఎంచుకున్నాం. ఇక్కడ అధ్యయనం చేసేందుకు వచ్చాం.

# ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్‌ను బలోపేతం చేయాలి

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్:**

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. హెల్త్ కేర్ ట్రస్ట్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకునేలా కమిటీ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్ సచివాలయంలో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన శుక్రవారం జరిగిన ట్రస్ట్ సమావేశంలో ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు, ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, చికిత్స ప్యాకేజీ రేట్లు, లబ్ధిదారుల సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం అమలులో ఉన్న చికిత్స ప్యాకేజీ రేట్లను సమగ్రంగా పరిశీలించి, ఉద్యోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా పథకాన్ని నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు. ట్రస్ట్ కార్యకలాపాల నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు అవసరమైన సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కమిటీలు ప్యాకేజీ రేట్లు, ఆసుపత్రుల ఎంపిక, సేవల నాణ్యత, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలను క్రమం తప్పకుండా సమీక్షించి ట్రస్ట్‌కు సూచనలు అందజేయాలి. అత్యవసర పరిస్థితుల్లో చికిత్స అవసరమైన ఉద్యోగులు, పెన్షనర్లకు ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణ వైద్య సహాయం అందేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం 24 గంటల సహాయ వ్యవస్థ, వేగవంతమైన అనుమతి ప్రక్రియ, సంబంధిత ఆసుపత్రులతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఉద్యోగులు ఆరోగ్య పథకం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు



పొందేలా ట్రస్ట్ పారదర్శకంగా, సమర్థవంతంగా పని చేయాలని సిఎస్ సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ మహేశ్ దత్ ఎక్కా, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, శిఖా గోయల్,హెల్త్ కేర్ ట్రస్ట్ సిఇఒ జెండగే హనుమంత్ కొండిబా, కార్యదర్శులు శ్రుతి ఓజా, దివ్య, సిక్తా పట్నాయక్, టి.ఎన్.జీ.ఓ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీ.జీ.ఓ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస రెడ్డి, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరెడ్డి, పీఆర్‌టీయూ కు చెందిన దామోదర్ రెడ్డి, తెలంగాణా యూ.టి.ఎఫ్ కు చెందిన చావా రవి, ఎస్ టి యు అధ్యక్షులు సదానంద గౌడ్, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రిటైర్డ్ అధికారుల సంఘం మహిళా అధ్యక్షురాలు ఉమా దేవి, ఎస్ టి ఎఫ్ అధ్యక్షులు డి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు ‘సర్’ గడువు పొడిగింపు

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్:**

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వో లకు అందజేయాలని స్పష్టం చేసింది. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని సెప్టెంబర్ 16వ తేదీ వరకు కెయిములు, అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించింది. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు క్లెయిములను అభ్యంతరాలను పరిష్కరిస్తామని, అక్టోబర్19న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్పు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది. హైదరాబాద్ జిల్లాలో 56.31 శాతం, రంగారెడ్డిలో 63.43, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37 శాతం పూర్తయినట్లు పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ఎన్నికల సంఘం సెక్రటరీ నవీన్ కుమార్ తెలంగాణలో పర్యటించారు. సర్ పక్రియను సమీక్షించేందుకు ఆయన రాష్ట్రానికి వచ్చారు. అంతకుముందు ఆయనకు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి స్వాగతం పలికారు. నవీన్ కుమార్ సుదర్శన్‌రెడ్డితో రాష్ట్రంలో జరుగుతున్న 'సర్' పక్రియ పురోగతిపై చర్చించారు. అనంతరం జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎలక్షన్ ఆఫీసుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు.



# పెద్ది సుదర్శన్‌రెడ్డి చిరస్మరణీయుడు

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్:**



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

**అంతిమయాత్రలో మంత్రి సీతక్క**

సుదర్శన్ రెడ్డి మరణం పట్ల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన మరణం బాధాకరమని అన్న మంత్రి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. సీతక్క నర్సంపేట చేరుకుని సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన భౌతిక కాయంపై పూలు ఉంచి నివాళులర్పించారు.

**బీజేపీ చీఫ్ రామచందర్ రావు సంతాపం**

సుదర్శన్ రెడ్డి మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. నర్సంపేట నియోజకవర్గం, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో ఆయన పోషించిన పాత్ర విశిష్టమైనది. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల విశ్వాసాన్ని చూరగొని శాసనసభ్యుడిగా సేవలందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తుండిపోతారు. తెలంగాణ ఉద్య మంలోనూ ఆయన సేవలు చిరస్మరణీయమైనవి. పెద్ది మరణం నర్సంపేట ప్రజలకు, ఆయనను అభిమానించే ప్రతి ఒక్కరికీ తీరని లోటు. వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని, ఈ విషాదాన్ని తట్టుకునే మానసిక ధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నా. వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**ఓ గొప్ప నాయకుడిని కోల్పోయాం : మాజీ ఎమ్మెల్యే వొడితెల**

సుదర్శన్ రెడ్డి మృతితో తెలంగాణ సమాజం గొప్ప ప్రజా నాయకుడిని కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన గొప్ప నాయకుడు అని, ఉద్యమ స్ఫూర్తిని గ్రావి□ణ స్థాయికి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారి అన్నారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన మరణం అత్యంత బాధాకరమని పేర్కొంటూ తనతో ఉన్న సుదీర్ఘ రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర సాధనలో ఆయన పాత్రను ఎన్నటికీ మరువలేమన్నారు. ప్రజా జీవితంలో నిబద్ధత, నిరాడంబరత, ఉద్యమ పట్ల అంకితభావంతో పనిచేసిన పెద్ది సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

# ఆప్త మిత్రుడిని కోల్పోయాను

- **పెద్ది మరణం పట్ల కేసీఆర్ సంతాపం**
- **పార్టీ అండగా ఉంటుంది**

**హైదరాబాద్,జూలై 31, సిరి న్యూస్:**



పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రుడిని, ఉద్యమ సహచరుడిని కోల్పోయానని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు, పెద్ది అభిమానులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ అన్నారు. సుదర్శన్ రెడ్డి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతితో ఆయన తన సంతాపాన్ని ప్రకటించారు. రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో వరంగల్ జిల్లాలో తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయతీతో సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కేసీఆర్ కొనియాడారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో నడిచిన పెద్ది అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధిలోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. పార్టీ పట్ల అత్యంత విధేయతతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఒత్తిళ్లు, నాన్‌బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటాయన్నారు. పెద్దిని కోల్పోయి శోకతప్త హృదయులై ఉన్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అధినేత సూచించారు. సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు, కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఊరట

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్**

తెలంగాణలో రేషన్ కార్డుదారులకు పౌరసరఫరాల శాఖ కీలక ఊరటనిచ్చింది. ఈకేవైసీ పూర్తి చేయడానికి ఉన్న గడువును ఆగస్టు 31 వరకు పొడిగించడంతోపాటు, ఆగస్టు నుంచి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చీఫ్ రేషనింగ్ అధికారి రాజిరెడ్డి తెలిపారు. ఈకేవైసీ ప్రక్రియ పూర్తికాకపోతే రేషన్ సరుకులు నిలిచిపోతాయనే ఆందోళనలో ఉన్న లబ్ధిదారులకు ఈ నిర్ణయం ఊరటనిచ్చేలా ఉంది. గడువు పొడిగింపుతో అర్హులైన ప్రతి కార్డుదారుకు ఈకేవైసీ పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. వర్షాకాలంలో రేషన్ దుకాణాలకు పలుమార్లు వెళ్లాల్సిన ఇబ్బందిని తగ్గించేందుకు ఆగస్టు 1 నుంచి 31 వరకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నారు. దీంతో లబ్ధిదారులు ఒకే విడతలో తమ కోటా బియ్యాన్ని తీసుకునే సౌకర్యం కల్పించినట్లు పౌరసరఫరాల శాఖ వెల్లడించింది.

## ఆగస్టు చివరి వారంలో ఇందిరమ్మ టవర్స్ కు శ్రీకారం

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ టవర్స్ పథకం కింద తొలి విడత గృహ నిర్మాణ పనులను ఆగస్టు చివరి వారంలో ప్రారంభించనున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సచివాలయంలో మీడియా ప్రతినిధులతో శుక్రవారం మాట్లాడిన ఆయన ఇందిరమ్మ టవర్స్ సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, అది పూర్తికాగానే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగరం క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం 8 వేల ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఈ నియోజకవర్గాలతోపాటు మరో నాలుగు నియోజకవర్గాల్లో కూడా స్థలాల గుర్తింపు పూర్తయిందని, దశలవారీగా మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణాన్ని విస్తరిస్తామని చెప్పారు. పేద కుటుంబాలు కూడా హైదరాబాద్‌లోని అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన జీవితం గడపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వస్తే కొన్ని పార్టీలు దుష్ప్రచారం చేసినప్పటికీ ప్రజలు వాటిని నమ్మలేదని, ప్రస్తుతం భారీగా వస్తున్న దరఖాస్తులే ఇందిరమ్మ టవర్స్‌పై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వానికి చెందిన వందల కోట్ల విలువైన భూముల్లో టవర్స్ నిర్మించి ప్రతి లబ్ధిదారునికి 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్‌ను ఉచితంగా వారి పేర రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో కూడా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇళ్ల కేటాయింపు, నిర్మాణం చేపడుతున్నామని, అందువల్ల ఏ నియోజకవర్గానికి చెందిన వారు ఆ నియోజకవర్గంలోనే దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. దరఖాస్తుదారులు నివాస ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డు మాత్రమే కాకుండా ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ వంటి పత్రాలను కూడా సమర్పించవచ్చని మంత్రి తెలిపారు. దీంతో ప్రజలు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తుల గడువును ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించే ఆలోచన లేదని, ఆగస్టు 10లోపు తప్పనిసరిగా దరఖాస్తులు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఇంటి కోసం చెల్లించే రూ.10 వేల ఈఎండీ విషయంలో ఎలాంటి అపోహలకు గురికావద్దని, అర్హత లభించని వారికి వంద శాతం మొత్తం తిరిగి చెల్లిస్తామని మరోసారి స్పష్టం చేశారు. యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఈఎండీ చెల్లిస్తే అదే బ్యాంకు ఖాతాకు నేరుగా రీఫండ్ జమ అవుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల విషయంలో పారదర్శకత, బాధ్యతతో ముందుకు సాగుతుందని, ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు మేలు జరిగేలా, దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తోందన్నారు. ఎవరి పట్లా కక్షపూరిత వైఖరి లేకుండా సామాన్య ప్రజలు హర్షించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనే చేపడుతోందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వాన్ని సహించం

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్:**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేదన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న ఆయిల్ పామ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సెక్రటరీ కె.సురేంద్ర మోహన్‌ను ఆదేశించారు. సచివాలయంలో ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సురేంద్ర మోహన్, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్‌బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 17,090 ఎకరాలలో మాత్రమే సాగు నమోదైందని, అంటే లక్ష్యంలో సుమారు 20 శాతం మాత్రమే పురోగతి సాధించడం అత్యంత నిరాశ కలిగించే విషయమని అన్నారు. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ కంపెనీలలో ఆశించిన స్థాయిలో చిత్తశుద్ధి కనిపించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున ఇప్పటికే పలుమార్లు కంపెనీలతో సమావేశాలు నిర్వహించి ఆయిల్ పామ్ విస్తరణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ కంపెనీల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడంలేదని మంత్రి అన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్న సమయంలో కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. పనితీరు సరిగా లేని కంపెనీలకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో లోహియా కంపెనీకి, గద్వాల, నారాయణపేట, జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఆయిల్ ఫెడ్‌కు నాలుగుసార్లు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలో తిరుమల కంపెనీకి, భూపాలపల్లి, ములుగు, వనపర్తి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రియూనిక్ కంపెనీకి, హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పనిచేస్తున్న రామ్ చరణ్ కంపెనీకి మూడుసార్లు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో గోద్రెజ్ కంపెనీకి రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. విశ్వతేజ్ కంపెనీకి ఐదుసార్లు, కేన్ బయో కంపెనీకి ఆరుసార్లు, పతంజలి కంపెనీకి ఆరుసార్లు, మాట్రిక్స్ కంపెనీకి ఐదుసార్లు, సువేన్ ఆగ్రో కంపెనీకి మూడుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ కంపెనీలలో ఆశించిన మార్పు కనిపించలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పతంజలి, లోహియా, కేన్ బయో, మాట్రిక్స్ కంపెనీల పరిధిలోని కొన్ని జిల్లాలను గతంలోనే తొలగించి ఇతర కంపెనీలకు అప్పగించినప్పటికీ కంపెనీలలో ఇంకా బాధ్యతాయుతమైన వైఖరి కనిపించడంలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్య సాధనలో వెనుకబడి న ఏ కంపెనీ అయినా వారి పరిధిలోని జిల్లాలను తగ్గించడానికైనా లేక పూర్తిగా తొలగించడానికైనా ప్రభుత్వం వెనుకాడదని, మెరుగైన పనితీరు కనబరిచే కంపెనీలకు మరికొన్ని జిల్లాలను అప్పగించే ఆలోచన ఉందని అన్నారు. ప్రభుత్వ సంస్థ ఆయిల్ ఫెడ్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండదని, పనుల్లో పురోగతి లేకుంటే ఆ సంస్థ పరిధిలోని జిల్లాలను కూడా ఇతర సంస్థలకు లేక కొత్త సంస్థలకు అప్పగించే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

సమావేశంలో మొక్కల లభ్యతపై కూడా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆగస్టు నెలలో మొక్కల కొరత ఎదురయ్యే అవకాశం ఉన్న కంపెనీలు ముందస్తుగా ఇతర కంపెనీల నుంచి మొక్కలను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతు మొక్కలు కోరిన వెంటనే అందించే స్థాయిలో ప్రతి కంపెనీ సిద్ధంగా ఉండాలని సూచించారు. మొక్కల లభ్యత పేరుతో ఒక్క రైతు కూడా వేచి చూడాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. కంపెనీల ఫీల్డ్ సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పంట సంరక్షణ తదితర అంశాలపై రైతులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని కంపెనీల ప్రతినిధులకు సూచించారు.యూనిట్ల ఏర్పాటులో జాప్యం కూడా ప్రభుత్వం సహించదని, ఇప్పటికే కావాల్సింత సమయం కంపెనీలకు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. యూనిట్లు త్వరగా అందుబాటులోకి వస్తే రైతులకు రవాణా భారం తగ్గడంతోపాటు పంటకు సకాలంలో ప్రాసెసింగ్ సౌకర్యం లభిస్తుందన్నారు. అందువల్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, రైతులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కంపెనీలకు సూచించారు.

## అధికారిక లాంఛనాలతో పెద్ది అంత్యక్రియలు

**వరంగల్, జూలై 31, సిరి న్యూస్**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం అధికారిక లాంఛనాలతో స్వగ్రామం నల్లబెల్లిలో నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై జనహృదయ నేతకు తుది వీడ్కోలు పలికారు. మంత్రి సీతక్క, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి తదితరులు పార్థివదేహానికి నివాళులర్పించారు. హన్మకొండ నుంచి నర్సంపేట మీదుగా నల్లబెల్లి వరకు సాగిన అంతిమయాత్రలో వేలాది మంది అభిమానులు పాల్గొన్నారు. గ్రామంలో కొంతసేపు ప్రజల సందర్శనార్థం పార్థివదేహాన్ని ఉంచిన అనంతరం కుటుంబ వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అభిమానులు చివరి చూపు కోసం తరలివచ్చి భావోద్వేగంతో వీడ్కోలు పలికారు. జూలై 26న హన్మకొండలోని నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురైన పెద్ది సుదర్శన్‌రెడ్డిని కుటుంబ సభ్యులు తొలుత స్థానిక ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తీసుకెళ్లగా, వైద్యుల బృందం చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించి గురువారం అర్ధరాత్రి తర్వాత ఆయన కన్నుమూశారు. 1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లిలో జన్మించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో తొలి నుంచి చురుకైన పాత్ర పోషించారు. జెడ్పీటీసీ సభ్యుడిగా ప్రజాప్రస్థానం ప్రారంభించిన ఆయన, టీఆర్ఎస్ జిల్లా కన్వీనర్, జిల్లా అధ్యక్షుడు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు. ఉద్యమ కాలంలో కేసీఆర్‌కు అండగా నిలుస్తూ వరంగల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. ప్రజలతో సన్నిహితంగా మెలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన మృతి నర్సంపేట ప్రాంతానికే కాకుండా బీఆర్ఎస్‌కు కూడా తీరని లోటుగా పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలి

**మొదటిపేజీ తరువాయి**

ఉత్తర్వులు వెలువడ్డాయి. లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ జరపగా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ ఆయనను ఆ పదవి నుంచి తప్పించాలంటూ సీఎస్‌ను హైకోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి. హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు అందులో పేర్కొంది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపింది. రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని, ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచించింది. టాటా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఈ సందర్భంగా ఉదహరించింది. చట్టపాలన మాత్రమే కొనసాగాలని, వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణ శాసనం అవుతుందని పేర్కొంది.

## డ్యామేజ్ కంట్రోల్ ‘ఫార్ములా’

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్:**

ఫార్ములాఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వైఖరిలో మార్పు కనిపిస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఇప్పటి వరకు కేసుపై పరిమితంగానే స్పందించిన పార్టీ, ఇటీవల సోషల్ మీడియా వేదికగా తమ వాదనను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం ప్రారంభించింది. కేసు కారణంగా పార్టీతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రాజకీయంగా నష్టం జరుగుతోందనే అంచనాల నేపథ్యంలో డ్యామేజ్ కంట్రోల్ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

**ఎదురుదాడి వ్యూహం**

ఫార్ములాఈ కేసులో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉండటం, ఇటీవల ఏసీబీ కోర్టు విచారణకు హాజరుకావడం వంటి పరిణామాల తర్వాత బీఆర్ఎస్ మరింత దూకుడుగా స్పందిస్తోంది. ఆరోపణలకు కేవలం ఖండనతో పరిమితం కాకుండా, కేసుకు సంబంధించిన తమ వాదనలను పాయింట్ల వారీగా ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది.

**పార్టీ వాదన ఇదే**

బీఆర్ఎస్ వివరణ ప్రకారం, ఫార్ములాఈ రేస్ నిర్వహణ లక్ష్యం హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నగరంగా నిలబెట్టడం, పెట్టుబడులను ఆకర్షించడం, నగర బ్రాండ్ విలువను పెంచడమే. ఈవెంట్ నిర్వహణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఒప్పందాలు, అధికారిక ప్రక్రియల ప్రకారమే జరిగాయని పార్టీ పేర్కొంటోంది.

**ఆరోపణలపై ప్రశ్నలు**

కేసులో ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టం ఎంత, ఏ నిబంధనలు ఉల్లంఘించబడ్డాయి, వ్యక్తిగతంగా ఎవరు లబ్ధి పొందారు వంటి కీలక అంశాలపై స్పష్టమైన వివరాలు లేకుండానే దర్యాప్తు కొనసాగుతోందని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశాలనే ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా ప్రచారాన్ని పార్టీ మరింత వేగవంతం చేసింది.

**రాజకీయ పోరాటంలో కొత్త దశ**

ఫార్ములాఈ కేసు న్యాయపరమైన అంశంగా కొనసాగుతూనే రాజకీయంగా కూడా ప్రధాన చర్చగా మారింది. ఒకవైపు ప్రభుత్వం దర్యాప్తు కొనసాగిస్తుండగా, మరోవైపు బీఆర్ఎస్ తమ వాదనను ప్రజల్లో బలంగా వినిపించే ప్రయత్నం చేస్తోంది. దీంతో రానున్న రోజుల్లో ఈ వ్యవహారం కోర్టులతో పాటు రాజకీయ వేదికలపైనా మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరైన కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి**

జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ములాఈ రేస్ కేసులో ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కార్ రేస్‌తో రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకున్నామని కోర్టు తెలిపింది. తదుపరి ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టనుంది. తదుపరి విచారణను ఆగస్టు25వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

## హద్దులు దాటితే కఠిన చర్యలు

**హైదరాబాద్, జూలై 31, సిరి న్యూస్**

పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలోనూ, వ్యక్తిగత ప్రవర్తనలోనూ హద్దులు దాటిన అధికారులపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. శాఖపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా క్రమశిక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. ఓల్డ్ సిటీలోని సింహవాహిని మహంకాళి అమ్మవారి శిఖర పూజలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడిన సజ్జనార్, ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై వచ్చిన ఆరోపణలపై విచారణ పూర్తిగా నిష్పాక్షికంగా కొనసాగుతోందన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా వాస్తవాల ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటామని, చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమేనని పేర్కొన్నారు. అక్రమ సంబంధాలు, వేధింపులు, అధికార దుర్వినియోగం వంటి ఆరోపణలు రుజువైతే హోదా ఎంత ఉన్నా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జూబ్లీహిల్స్, మలక్‌పేట్, దోమలగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోటుచేసుకున్న ఘటనలతో పాటు ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై ఇప్పటికే సస్పెన్షన్ చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. శాఖలో క్రమశిక్షణను పటిష్ఠం చేయడానికి స్పెషల్ బ్రాంచ్ ద్వారా వివాదాస్పద అధికారులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని సజ్జనార్ వెల్లడించారు. యూనిఫాం గౌరవాన్ని ప్రతి పోలీసు ఉద్యోగి కాపాడాల్సిన బాధ్యత ఉందని, కొందరి తప్పిదాల వల్ల మొత్తం శాఖకు చెడ్డపేరు రాకుండా నిరంతర పర్యవేక్షణతో పాటు అవసరమైన క్రమశిక్షణా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

## డాక్టర్ హేమరాజ్ సింగ్ కు ఘనంగా సన్మానం...

### వైద్య రత్న అవార్డు బహుకరణ



రామాయంపేట, జులై 31 (సిరి న్యూస్)

వైద్య రత్న అవార్డు పొందిన Dr. హెంరాజ్ సింగ్ ను రామాయంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం జిల్లా కార్యదర్శి డాక్టర్ లయన్ రామరాజు, జిల్లా చైర్మన్ లయన్ దేమే యాదగిరి,లయన్ లక్ష్మణ్ యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ తిరుపతి, సెక్రెటరీ లయన్ శివ,నిజాంపేట్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు లయన్ భానుప్రకాష్ రెడ్డి, లాయర్ లయన్ భూపాతి పాల్గొనడం జరిగింది. ఇదిలా ఉండగా డాక్టర్ హెంరాజ్ సింగ్ కు వైద్య రత్న అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. టి యు డబ్ల్యూ జే (iju) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి. శ్రీనివాస శర్మ, దేవరాజు, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి రాము తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి కళ్యాణం

### దుర్గమ్మ ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే



అమీన్పూర్ జులై 31 సిరి న్యూస్

ఆమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కిష్టారెడ్డిపేటలో శ్రీ దుర్గా దేవి ఆలయంలో వైభవంగా జరిగిన దుర్గమ్మ కళ్యాణ మహోత్సవం, అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కళ్యాణోత్సవంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆలయ వద్ద ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికిన ఆలయ అర్చకులు నాయకులు, వేద మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే కి శాలువా, తీర్థప్రసాదాలు మరియు అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించిన వేద పండితులు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, దర్శన్, కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్‌సీ సమస్యల పరిష్కారానికి చర్యలు

### జడ్పీ సీఈవో ఎల్లయ్య



రామాయంపేట, జూలై 31 (సిరి న్యూస్ )

రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వివిధ విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఈవో, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వైద్య సేవల నాణ్యతపై వివరాలు సేకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆస్పత్రిలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు తెలిపారు. ముఖ్యంగా సిబ్బంది కొరతతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకులు డాక్టర్ లింబాద్రి, ఎంపీడీవో షాజీలొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కంకోల్ లో ఘనంగా ఊరడమ్మ తల్లి బోనాలు

మునిపల్లి, జూలై 31 (సిరి న్యూస్):

మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలో ఊరడమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ మహిళలు బోనాలు ఎత్తుకుని సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. శివసత్తుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య జాతర ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.

అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మమత నగేష్, భర్త పల్లి శ్రీకాంత్, వీరేశం, వినోద్, ప్రవీణ్, అరవింద్, ప్రభు, సురేష్, రమేష్ యాదవ్, దత్తు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# చెరువు కట్టకు భారీ గండి.!





- రాయిన్ పల్లి ప్రాజెక్ట్ కెనాల్ వరదకు కొట్టుకపోయింది.
- ఏడు గ్రామాలకు ముప్పు..
- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం.
- శాశ్వత మరమ్మతులు చేయకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరిక.
- మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి.

మెదక్ జూలై,31(సిరి న్యూస్)

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మెదక్ మండలం రాయిన్ పల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ కూలిపోగా, చెరువు కట్ట కూడా సగానికి పైగా దెబ్బతినడంతో ఏడు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. శుక్రవారం ఘటనాస్థలిని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని తీవ్రస్థాయిలో విమర్శించారు.

గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, రహదారులకు శాశ్వత మరమ్మతులు చేయకుండా తాత్కాలిక పనులతో సరిపెట్టడంతోనే నేడు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ పూర్తిగా కూలిపోయిందని ఆరోపించారు. మూడు రోజుల వర్షాలకే కాల్వ కట్ట, చెరువు కట్ట దెబ్బతినడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతుల ప్రాణాలతో ప్రభుత్వం చెల గాట మాడుతోంద ని మండిపడ్డారు.ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ ద్వారా సుమారు 2500 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ఏడు గ్రామాలకు ప్రత్యక్షంగా, మరో పది గ్రామాలకు పరోక్షంగా నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కాల్వ దెబ్బతినడంతో రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.రెండు నెలల క్రితమే రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి మరమ్మతులు చేపట్టాలని కోరినా ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కెనాల్ పూర్తిగా కొట్టుకుపోవడంతో చెరువు కట్టకూ పెను ముప్పు ఏర్పడిందని, కామారెడ్డి జిల్లా దంతేపల్లి వైపు నుంచి వరద ప్రవాహం పెరిగితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, లేకపోతే ఏడు గ్రామాల ప్రజలు, రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో స్వయంగా కట్టను పూడ్చే కార్యక్రమం చేపడతామని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,నాయకులు న్యాయవాది జీవన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్,రాయన్ పల్లి మాజీ సర్పంచ్ నాగులు, పార్టీ అధ్యక్షులు జంగం వీరస్వామి,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు నాయకులు బాలయ్య నర్సాగౌడ్ నర్సింలు, దుర్గయ్య, కిష్టయ్య సిద్ధిరాములు,శీను భాస్కర్, యాదగిరి శ్రీధర్, రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రతి హోటల్ భద్రతలో భాగస్వామ్యం కావాలి

- ప్రతి హైవే ధాబా హోటల్ రోడ్డు భద్రతా కేంద్రంగా మారాలి.
- గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు.
- ప్రమాదాలను అరికట్టేందుకు సమిష్టి కృషి అవసరం.
- అలసిపోయిన డ్రైవర్లను విశ్రాంతి తీసుకునేలా ప్రోత్సహించాలి.
- పీఎం రాహత్, రాహ్‌వీర్ పథకాలపై అవగాహన కల్పించాలి.
- హైవే హోటళ్ల యాజమానులతో సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా ఎస్పీ.డి వి శ్రీనివాస రావు.

మెదక్ జూలై,31(సిరి న్యూస్)




రోడ్డు ప్రమాదాల నివారణలో హైవే వెంబడి ఉన్న ధాబాలు, హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యం కీలక భాగస్వాములు కావాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ రహదారుల వెంట ఉన్న ధాబాలు, హోటళ్లు, రెస్టారెంట్ల యాజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్లో అందించే తక్షణ వైద్య సహాయం ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలకమని ఎస్పీ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే 100, 112 లేదా 108కు సమాచారం అందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించేలా హోటళ్ల యాజమాన్యం చొరవ తీసుకోవాలని సూచించారు. హోటల్ సిబ్బందికి ప్రథమ చికిత్స, సీపీఆర్ పై అవగాహన కల్పించి, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేలా శిక్షణ ఇవ్వాలని కోరారు. జిల్లాలో సుమారు 255 కిలోమీటర్ల మేర ఏడు జాతీయ రహదారులు ఉన్నాయని, ఈ మార్గాల్లో నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. కొందరు భారీ వాహనాల డ్రైవర్లు 8 నుంచి 10 గంటల పాటు విశ్రాంతి లేకుండా వాహనాలు నడపడం వల్ల అలసటకు గురై స్టీరింగ్‌పైనే నిద్రపోయి ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. అలసిపోయిన డ్రైవర్లను గుర్తించి కొంతసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రోత్సహించాలని, పూర్తిగా అప్రమత్తమైన తర్వాతే ప్రయాణాన్ని కొనసాగించేలా చూడాలని యాజమాన్యానికి సూచించారు. ప్రతి రోడ్డు ప్రమాదం వెనుక ఒక కుటుంబం ఉంటుంది. ఒక తల్లి తన కుమారుడిని కోల్పోతుంది.. ఒక భార్య తన భర్తను కోల్పోతుంది.. పిల్లలు తమ తండ్రిని కోల్పోతారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం మానని గాయాన్ని మిగులుస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను తమ బాధ్యతగా భావించి వ్యవహరించాలి అని ఎస్పీ పేర్కొన్నారు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకం కింద రూ.1.5 లక్షల వరకు నగదు రహిత (క్యాష్‌లెస్) వైద్య చికిత్స అందుబాటులో ఉందని వివరించారు. అలాగే ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేందుకు సహకరించిన వారికి కేంద్ర ప్రభుత్వ 'రాహ్‌వీర్ ' పథకం కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తారని తెలిపారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిని గుడ్ సమారిటన్ మార్గదర్శకాల ప్రకారం చట్టపరంగా రక్షిస్తారని, ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. హైవే వెంబడి ఉన్న ప్రతి హోటల్, ధాబాలో వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో మెదక్ అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, ఏఎంవీఐ, సీఐలు రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, వెంకట రాజా గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రేణుక, మహేష్, కృష్ణమూర్తితో పాటు జిల్లాలోని హైవే వెంబడి ఉన్న హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్ల యాజమానులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా అచీవర్స్ డే వేడుకలు

- రూ.16 లక్షల ప్యాకేజీ.. 771 మందికి ప్లేస్‌మెంట్లు

పటాన్చెరు, జూలై 31 (సిరి న్యూస్):

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణంలో అచీవర్స్ డే–2026 వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రాంగణ నియామకాలు, ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, విజేతలకు కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ సర్టిఫికెట్లను అందజేశారు. 2026 గ్రాడ్యుయేట్ బ్యాచ్‌కు సంబంధించి జూలై నాటికి ప్రాంగణ నియామకాలను ఎంచుకున్న 1,347 మంది విద్యార్థుల్లో 771 మంది, అంటే 60 శాతం మంది ప్లేస్‌మెంట్లు సాధించారు. విశ్వవిద్యాలయంలోని ఏడు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 324 ప్రముఖ సంస్థల నుంచి వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు లభించాయి. ఈ సీజన్‌లో అత్యధికంగా రూ.16 లక్షల వార్షిక వేతన ప్యాకేజీని విద్యార్థులు సాధించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ 97.5 శాతం ప్లేస్‌మెంట్‌తో అగ్రస్థానంలో నిలిచింది. అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో 100 శాతం, పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయిలో 95.8 శాతం ప్లేస్‌మెంట్లు నమోదయ్యాయి. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కూడా 100 శాతం ప్లేస్‌మెంట్ సాధించింది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 544 ఉద్యోగ ఆఫర్లతో, 443 మంది విద్యార్థుల నియామకాలతో ముందంజలో నిలిచింది. కార్యక్రమానికి పీడబ్ల్యూసీ ఏసీ డైరెక్టర్, చీఫ్ ఆపరేషన్స్ లీడర్ జీ.టీ. కృష్ణ చైతన్య, టీసీఎస్ ప్రాంతీయ అధిపతి రిచర్డ్ కింగ్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు నిరంతర అభ్యాసం, ఆవిష్కరణ, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వారు సూచించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాలు, కెరీర్ సిద్ధత కార్యక్రమాలపై పరిశ్రమకు ఉన్న నమ్మకానికి ఈ ఏడాది ప్లేస్‌మెంట్ ఫలితాలు నిదర్శనమన్నారు. విద్యార్థులకు మరిన్ని కెరీర్ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమ భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. విజేతలైన జి. సృజన్, డి. వీణాశ్రీ, ఇ. జె. సంఘమిత్ర, నిహారిక నోముల, పమిశెట్టి ప్రేమ్ కుమార్ తమ ప్లేస్‌మెంట్ అనుభవాలను, విజయగాథలను పంచుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, విభాగాధిపతులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఉద్యమ నాయకుడిని కోల్పోయాం

- పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తీరని లోటు
- భావోద్వేగానికి గురైన నాయకులు

**జిన్నారం జులై 31 సిరి న్యూస్**



విషాద ఘటన తీవ్ర అస్వస్థత గుండెపోటు కారణంతో హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత. దిగ్భంది ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ ఉమ్మడి జిన్నారం మండల వ్యాప్తంగా నేతలు ఉద్యమకారులు తీవ్ర దిగ్భంది వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ మలీ దశ పోరాటం 2001లో బిఆర్ఎస్ ఆవిర్భావం నుండి కెసిఆర్ అడుగుజాడలో నడుస్తూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక శపథం తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించే వరకు వివాహం చేసుకోను అని కఠిన శపథం పూనీ రాష్ట్ర సాధన తర్వాతే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన అరుదైన ఉద్యమ నాయకుడు అని ఆయన కొనియాడారు. తీరని లోటు ఉద్యమ నాయకుడిని ప్రజాదరణ పొందిన నేతను కోల్పోవడం బి ఆర్ ఎస్ పార్టీకి మరియు వరంగల్ జిల్లా ప్రజలకు తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్, వెంకటేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, మంద రమేష్ ముదిరాజ్, బ్రహ్మేంద్ర గౌడ్, మోహన్ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ విద్యా విధానం విద్యా రంగంలో మైలురాయి





## ప్రగతి ధర్మారం కాంగ్రెస్ నాయకుడు సిద్ధిరామిరెడ్డి.

**రామాయంపేట, జూలై 31 (సిరి న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రీ ప్రైమరీ స్కూల్ విధానం రాష్ట్ర విద్యా వ్యవస్థలో మైలురాయిగా నిలుస్తుందని ప్రగతి ధర్మారం కాంగ్రెస్ నాయకుడు ముస్కుల సిద్ది రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నియమితులైన ప్రీ ప్రైమరీ టీచర్‌తో పాటు ఆయాలను ఆయనతో పాటుగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అనంతరం ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాకలి చిన్నా నారాయణ, ఉడుత రాజేశం, సివిల్ ఇంజనీర్ దొమ్మాట రవీందర్, యువ నాయకులు పెటేరి నాగరాజు, కట్ట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# శాఖాపురంలో " డ్రై డే"







- గ్రామంలో ప్రబలిన విష జ్వరాలు
- డెంగ్యూ, రక్త కణాల సంఖ్య భారీగా తగ్గుదల
- గ్రామంలో ఫీవర్ సర్వే
- రోగాలతో వొళ్ళు, వైద్యం కోసం జేబు ఖాళీ అవుతున్న తీరు
- శుక్రవారం "డ్రై డే " గా చర్యలు

**నల్లగొండ, జులై 31,సిరి న్యూస్ :**

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం శాఖాపురంలో ఫ్రై డే నాడు డ్రై డే నిర్వహించారు అధికారులు. గ్రామంలో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో , ఆయన ఆదేశాల మేరకు అధికారులు గ్రామంలో చర్యలు మొదలు పెట్టారు. గురువారం జిల్లా పంచాయతీ అధికారి వనం తరుణ్ చక్రవర్తి గ్రామంలో పర్యటించి శానిటేషన్ తీరు, తెన్నులను పరిశీలించారు. శుక్రవారం డీఎల్ పీవో రాఘవరావు, ఎంపీడీవో అమీమ్ అధ్వర్యంలో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి నిలువ ఉంచిన నీటి వల్ల వచ్చే అనర్థాలను గ్రామస్థులకు వివరించారు. రెండు, మూడు రోజులుగా నిల్వ ఉంచిన నీటిని పార బోయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరవింద్ ఆధ్వర్యంలో గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీవర్ సర్వే నిర్వహించారు. ఫీవర్ తో ఇబ్బంది పడుతున్న వారికి పరీక్షలు చేసి, మందులు అందజేశారు. శుక్రవారం మెడికల్ క్యాంప్ లో 45 మంది హాజరయ్యారని , 17 మందికి టెస్ట్ లు నిర్వహించగా ముగ్గురివీ తెలంగాణ హబ్ కు పంపించమని వైద్యాధికారి అరవింద్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో మురుగు కాల్వలను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. రోడ్లపై కట్టేస్తున్న పశువులను తొలగించాలని ఆదేశించారు. అదే విధంగా రోడ్లపై వేసిన పెంట దిబ్బలు తొలగించాలని సంబధిత వ్యక్తులకు సూచించారు. గ్రామంలో అందరూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రజలు అందరూ సహకరించాలని వారు కోరారు. గ్రామంలో చాలా మంది ప్రైవేట్ ఆస్పిటల్ లకు వెళ్తుండటంతో అధి కారులకు పూర్తి స్థాయి సమాచారం లభించడం లేదు. ఏమిటీ ఫ్రై డే నాడే డ్రై డే గ్రామాల్లో ప్రబలే విషజ్వరాలు అరికట్టాలంటే పరిసరాల పరిశుభ్రత అవసరం. వర్షా కాలం మొదవ్వగానే వచ్చే వర్షాలకు వైరల్ ఫీవర్ రావడం జరుగుతుంది. అలాటి వైరల్ ఫీవర్( విష జ్వరాలు) ను అరికట్టడానికి ప్రభుత్వం ప్రతి శుక్రవారం ను డ్రై డే గా నిర్వహిస్తుంది. ఈ ఫ్రై డే, డ్రై డే నాడు ప్ర ఒక్కరు ఇంటిలో నిల్వ చేసిన నీటిని పార బోయడం, గత వారం రోజులుగా వినియోగిస్తున్న తినేందుకు వినియోగించేవి నీటి నిల్వ కోసం వినియోగించేవి అన్నింటిని నీటితో శుభ్రం చేసి ఆరబెట్టుకోవాలి. కడిగి రోజంతా ఆరబె ట్టుకున్న వాటిని తిరిగి వినియోగించుకోవాలి. ఇదే" ఫ్రైడే ను డ్రై డే " కార్యక్రమం. మొదట్లో కొన్ని వారాలు పాటించినా తర్వాత కనుమరుగైంది. ఈ వేదకాలం సీజన్ లో నైనా ప్రతి శుక్రవారం డ్రై డేగ పాటిస్తే చాలా జబ్బులను రాకుండానే అరికట్టవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

# పగటిపూట దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్

- 15 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం

**శివంపేట్ జూలై 31 ( సిరి న్యూస్ )**



శివంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో జరిగిన దొంగతనం కేసును శివంపేట పోలీసులు ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి భారీగా బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని శుక్రవారం తూప్రాన్ డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 29 పగటి సమయంలో పిల్లుట్ల గ్రామానికి చెందిన బబ్బురి శ్రీశైలం ఇంట్లోఎవరు లేని సమయం చూసి, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపుల తాళాలు తీసి లోపలికి ప్రవేశించారు. రూముల్లో ఉన్న బీరువాలను పగులగొట్టి, అందులో ఉన్న సుమారు 8 తులాల బంగారు ఆభరణాలు, 99 తులాల వెండి, వస్తువులు కొంత నగదును దొంగిలించి పరారయ్యారనీ బాధితుడు బబ్బురి శ్రీశైలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివంపేట సబ్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు. ఈ వ్యక్తికి గతంలో నేర చరిత్ర కలిగి ఉండడాన్ని గమనించిన పోలీసులు ఈ వ్యక్తిని ఆరాతీయగా విషయం బయటకు రావడం జరిగిందన్నారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి మద్యం, వివిధ జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడేవాడని అన్నారు. ముఖ్యంగా ఈ కేసును వేగవంతంగా ఛేదించి సొత్తును స్వాధీనం చేసుకున్న తూప్రాన్ సిఐ వెంకట్రాజ గౌడ్, శివంపేట్ ఎస్ ఐ మధుకర్ రెడ్డి, సిబ్బంది గోవర్ధన్, వెంకట్, కృష్ణ, మహేందర్, శేఖర్ గట్టేష్ లను తూప్రాన్ డిఎస్పి అభినందించారు.

# శ్రీ గురు పీఠం సాయిబాబా దత్తాత్రేయ స్వామి హుండీలోని నగదు చోరీ



**శివంపేట్ జులై 31 ( సిరి న్యూస్ )**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ సాయిబాబా ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయ తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు చోరీ చేసినట్లు గుర్తించారు. శుక్రవారం ఉదయం ఆలయ నిర్వాహకులు ఆలయానికి చేరుకోగా తాళాలు పగులగొట్టబడిన విషయం గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తూ నిందితులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. చోరీకి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చోరీకి పాల్పడిన నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

# హనుమాన్ సుతారీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులుగా మార్గం రాములు ఏకగ్రీవం



**మెదక్ జూలై,31(సిరి న్యూస్)**

మెదక్ పట్టణంలోని శ్రీ హనుమాన్ సుతారి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు మెరుగు మల్లేశం,మాజీ అధ్యక్షులు కొంగటి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఉపాధ్యక్షుడుగా కుమ్మరి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సుంకరి లింగం, కొశాధీకారిగా భూత్కూరి యాదగిరి, ఉప కోశాధికారిగా జి శేఖర్, బుద్ధి ఏసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. నూతన అధ్యక్షులు మార్గం రాములు మాట్లాడుతూ..కార్మికుల సమస్యలపై పోరాడుతూ.. తమ శ్రేయస్సుకు నిరంతరం తోడుంటానన్నారు.హనుమాన్ సుతారి సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పడమటి రాములు, మన్నె కిషన్,మెదక్ పట్టణ గౌరవ అధ్యక్షులు పడమటి రామ్దేవ్,మాజీ అధ్యక్షులు నగరం మల్లేశం, ఆకారం యాదగిరి, మేకల కృష్ణ, పెంటయ్య,నగరం నర్సింలు, నాయకోటి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళ, బాలుడి ఆచూకీ కోసం పోలీసుల గాలింపు..

**పటాన్ చెరు, జూలై 31 (సిరి న్యూస్):**





పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి, తన కుమారుడు తనిష్‌తో కలిసి ఈ నెల 16న మధ్యాహ్నం ఇంట్లో ఎవరికీ సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయారు. అనంతరం వారు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ధనలక్ష్మి భర్త సింహాద్రి జగన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటాన్‌చెరు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మహిళ, బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపారు. తప్పిపోయిన మహిళ, బాలుడి ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్‌స్టేషన్‌కు లేదా పటాన్‌చెరు పోలీసులను సంప్రదించి సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల ప్రగడ సంతాపం.

## మెదక్ జిల్లా తాజమాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్..

**శివంపేట జులై 31 ( సిరి న్యూస్ )**



తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల ప్రగడ సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు పెళ్లి చేసుకోనని ప్రతిజ్ఞ చేసి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్నే అంకితం చేసిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో పెద్ది సుదర్శన్ రెడ్డి వివాహం జరిగింది అని అన్నారు. అలాంటి నిస్వార్థ ఉద్యమకారుడు నేడు మన మధ్య లేకపోవడం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటు, ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి తరతరాలకు స్ఫూర్తిగా నిలిచిపోతాయని మెదక్ జిల్లా తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, జూలై 31 (సిరి న్యూస్):**



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ఎమ్మెల్యే జీఎంఆర్.. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామ సభలు..

- **ఆర్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి.**
- **గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి.**



**రామాయంపేట, జూలై 31 (సిరి న్యూస్)**

రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం జిపిడిపి ప్రణాళిక ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు హాజరయ్యారు. 2026 27 సంవత్సరానికి గాను పంచాయతీ గ్రామీణాభివృద్ధి కోసం నిధుల ఖర్చు వివరాలను తీర్మానం చేశారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు ఈ గ్రామ సభలో తీర్మానం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను సమావేశంలో చర్చించారు. తాగునీరు, సిసి రోడ్లు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్రామ సీమలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో కి తీసుకెళ్తుంది అని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తానని సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి తెలిపారు.

# మోటార్ల విషయంలో నిర్లక్ష్యం వద్దు

- **రైతులు అప్రమత్తంగా ఉండాలి**
- **వర్షా కాలంలో విద్యుత్ ఘాతానికి అవకాశం**
- **నాణ్యమైన పరికరాలే ఉపయోగించాలని సూచన**



**గుమ్మడిదల, జులై 31 (సిరి న్యూస్):**

వర్షాకాలంలో వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో రైతులు మోటార్ల ద్వారా పంటలకు నీరు అందిస్తున్నారు. అయితే నాణ్యత లేని లేదా రక్షణ కవచం దెబ్బతిన్న మోటార్లను ఉపయోగించడం వల్ల విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామంది రైతులు తక్కువ ధరకు లభించే మోటార్లను వినియోగించడం, దెబ్బతిన్న కవర్లను మార్చకుండా అలాగే ఉపయోగించడం వల్ల వర్షపు నీరు మోటారులోకి చేరి విద్యుత్ లీకేజీకి కారణమవుతోంది. ఒక ఫేజ్ లోపం ఏర్పడినా మొత్తం మోటార్‌కు విద్యుత్ ప్రవహించి, తాకిన వ్యక్తి విద్యుత్ ఘాతానికి గురయ్యే ప్రమాదం ఉంది.

## రైతులకు సూచనలు

నాణ్యమైన, ప్రమాణాలు ఉన్న మోటార్లనే వినియోగించాలి. దెబ్బతిన్న లేదా కవర్ లేని మోటార్లను వెంటనే మరమ్మతు చేయించాలి. తడి చేతులతో మోటార్లు, స్విచ్‌లు తాకరాదు. విద్యుత్ లీకేజీ అనుమానం ఉంటే వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయాలి. విద్యుత్ మరమ్మతులు స్వయంగా చేయకుండా అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్ సహాయం తీసుకోవాలి. వ్యవసాయంలో భద్రతకు ప్రాధాన్యం ఇస్తేనే ప్రాణాలతో పాటు పంటను కూడా కాపాడుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

# పుష్పలవాగు బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం ఎప్పుడూ?





- **రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి: బీజేపీ**
- **బిజెపి నేత రాగి రాములు.**

**దంతేపల్లి సర్పంచ్ బాలరాజ్..**

**రామాయంపేట, జూలై 31 (సిరి న్యూస్ )**

రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామ సమీపంలోని పుష్పలవాగు బ్రిడ్జి సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని, గత ఏడాది వరదల కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, దంతపల్లి గ్రామ సర్పంచ్ బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బీజేపీ నాయకులు పుష్పలవాగు బ్రిడ్జిని పరిశీలించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు పుష్పలవాగు బ్రిడ్జి ఇరువైపులా రహదారి పూర్తిగా కొట్టుకుపోవడంతో పర్వతాపూర్, లక్ష్మాపూర్, కిషన్ తండా, దంతపల్లి గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించాయని వారు తెలిపారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వందల ఎకరాల్లో వరి పంటలు దెబ్బతినడంతో పాటు పొలాల్లో ఇసుక మెట్టలు పేరుకుపోయి రైతులు భారీగా నష్టపోయారని, ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించినప్పటికీ ఏడాది గడిచినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాకపోకలు పునరుద్ధరించేందుకు తాత్కాలికంగా బ్రిడ్జి ఇరువైపులా మట్టిని నింపినప్పటికీ ఆ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు, వ్యక్తులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బ్రిడ్జి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని, ఈ విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ డీఈ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లినట్లు తెలిపారు. గత ఏడాది నుంచే జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత ఇంజినీర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసి శాశ్వత నిర్మాణం చేపట్టాలని కోరినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ద్వారా కూడా పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. లక్ష్మాపూర్–పర్వతాపూర్–కిషన్ తండా–దంతపల్లి ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలతో ప్రమాదకరంగా మారాయని, చిన్న వాహనాలు కూడా ప్రయాణించలేని పరిస్థితి నెలకొన్నట్లు తెలిపారు. ఇటీవల ఆర్టీసీ అధికారులు స్వయంగా పరిశీలించి రోడ్ల దుస్థితి కారణంగా బస్సు సర్వీసులను నిలిపివేశారని, దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పుష్పలవాగు బ్రిడ్జికి శాశ్వత నిర్మాణం చేపట్టడంతో పాటు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని, దెబ్బతిన్న రహదారులను అత్యవసరంగా మరమ్మతు చేసి రాకపోకలను సురక్షితంగా చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే వరదల కారణంగా నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించడంతో పాటు తాత్కాలిక మరమ్మతుల పనులు చేసిన వారికి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, దంతపల్లి సర్పంచ్ బాల్‌రాజ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఓటరు నమోదుపై బ్రాహ్మణ సంఘాలు విస్తృత అవగాహన కల్పించాలి..

- **ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరు, జూలై 31 (సిరి న్యూస్):**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఎస్ఐఆర్‌లో వివరాలు సమర్పించని వారు వెంటనే తమ వివరాలను అందించి ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం వరకు 64.65 శాతం మాత్రమే నమోదు జరిగిందని తెలిపారు. బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు దేవాలయాలకు వచ్చే భక్తులతో పాటు తమకు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరికీ ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి, ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియడానికి మరో పది రోజుల సమయం ఉన్నందున అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

పటాన్‌చెరు నియోజకవర్గంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రాహ్మణుల కోసం ఫంక్షన్ హాల్ నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ అంతిరెడ్డి, బండి శంకర్‌తో పాటు బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్త నమూనాల సేకరణ, రక్త వర్గీకరణపై అవగాహన

- **జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం**

**గుమ్మడిదల, జులై 31 (సిరి న్యూస్):**



విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రక్త వర్గీకరణ ప్రాధాన్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రక్త నమూనాల సేకరణ విధానం, రక్త పరీక్షలు ఎలా నిర్వహిస్తారు, రక్త వర్గీకరణ (బ్లడ్ గ్రూపింగ్) ఏ విధంగా చేస్తారు, రక్త గ్రూపులను గుర్తించడం వల్ల కలిగే ప్రయోజనాలు, అత్యవసర సమయాల్లో రక్తదానం యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలను వివరించారు. రక్త పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత ప్రమాణాలు, వైద్య నిపుణుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ మీనా కుమారి విద్యార్థులకు రక్త నమూనాల సేకరణ విధానాన్ని సులభంగా అర్థమయ్యేలా వివరించారు. రక్త వర్గీకరణ ప్రక్రియను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపును తెలుసుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఆరోగ్య పరీక్షలు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, పరిశుభ్రత పాటించడం, సమతుల ఆహారం తీసుకోవడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం కూడా పాఠశాలల బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంచి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే అవగాహనను కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా రక్త నమూనాల సేకరణ, రక్త వర్గీకరణకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టిన నేత

- **మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నివాళులు**

**గుమ్మడిదల, జులై 31 (సిరి న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులర్పించారు. గుమ్మడిదల మండల, మున్సిపల్ ఉద్యమకారుల ఐక్యవేదిక కన్వీనర్ మంద భాస్కర్ రెడ్డి నేతృత్వంలో దోమడుగు గ్రామంలోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యమకారులు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఉద్యమకారులకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్గా శ్రీనివాస్, మెంగని మంగయ్య, గడ్డం కాళేశ్వర్, రామకృష్ణ గౌడ్, వి.ఎం. ఎల్లయ్య, మరిగాని యాదగిరి, జగన్మోహన్ రావు, మద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరోను విజయవంతం చేద్దాం

- కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలి
- సీఐటీయూ జిల్లా నాయకుడు రవీందర్ చారి



**గుమ్మడిదల, జూలై 31 (సిరి న్యూస్):**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుకుంటూ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సీఐటీయూ జిల్లా నాయకుడు, గుమ్మడిదల మండల కార్యదర్శి రవీందర్ చారి పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఆగస్టు 10 న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం గుమ్మడిదల మండలంలోని బొంతపల్లిలోని సీఐటీయూ కార్యాలయంలో మున్సిపల్, పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీఐడీసీ పరిశ్రమ సీఐటీయూ యూనియన్ గౌరవాధ్యక్షుడు బి. భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటేశ్వర్లు, నాయకుడు శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ చారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తోందని ఆరోపించారు. నయా ఉదారవాద విధానాల పేరుతో కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను క్రమంగా బలహీనపరిచే చర్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని, రోజువారీ పని 8 నుంచి 12 గంటలకు పెంచుకునే అవకాశాన్ని యాజమాన్యాలకు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. 300 మంది లోపు ఉద్యోగులు ఉన్న సంస్థల్లో నోటీసు లేకుండానే ఉద్యోగులను తొలగించే హైర్ అండ్ ఫైర్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నారని, కనీస వేతనాల వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు కొమ్ము ప్రభు, మరిగాని యాదగిరి, వడ్డే ప్రసాద్తో పాటు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించాలి

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ ఉమాదేవి
- మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల నిర్వహణపై పరిశీలన

**గుమ్మడిదల, జులై 31 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, తాగునీటి సౌకర్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రత, హాజరు శాతం పెంపుపై కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన మధ్యాహ్న



భోజనం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్య రెండూ సమానంగా ఉపాధ్యాయులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఈ తనిఖీలో అనంతారం గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీను, ఉపసర్పంచ్ ఊట్ల యాదిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్ యాదవ్, ఎల్లంకి భాస్కర్ గౌడ్, జింక గోపాల్, మన్నే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సి హెచ్ సి ని ఆర్ డి ఓ అకస్మిక తనకి



**తూప్రాన్ జులై 31 సిరి న్యూస్**

తూప్రాన్ పట్టణ పరిధిలోని సి హెచ్ సి ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ డి ఓ బావయ్య అకస్మిక తనిఖీ నిర్వహించారు ఆర్ డి ఓ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సిహెచ్ సి సూపరిండెంట్ అమర్ సింగ్ తొ మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించిన వసతులను పేషెంట్లకు సంబంధించిన ఇబ్బందులను వివరాలను అడిగి తెలుసుకున్న తూప్రాన్ ఆర్ డి ఓ బావయ్య

# కార్మికులకు కిట్లు పంపిణీ



**తూప్రాన్ జులై 31 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ కార్మికులకు వర్షాకాలంలో పారిశుద్ధ్య కార్మికుల భద్రత ఆరోగ్యంపై శుక్రవారం అత్యంత ప్రాధాన్య తనిస్తూ తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ కమిషనర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు కిట్లు రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు వర్షాకాలంలో విధులు నిర్వహించే సమయంలో వర్షం తడి వాతావరణం ఇతర ప్రమాదాల నుంచి కార్మికులు తమను తాము రక్షించుకోవాలని అందించిన భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు పారిశుద్ధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారి ఆరోగ్యం భద్రత పట్ల మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని కమిషనర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# రామయంపేటలో శానిటేషన్ సిబ్బందికి రేయిన్ కోట్లు పంపిణీ....





- సాధారణ సమావేశంలో వర్షా కాల ముందస్తు చర్యలపై కీలక చర్చ.
- మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త.

**రామయంపేట, జూలై 31 (సిరి న్యూస్ )**

వర్షాకాలంలో శానిటేషన్ సిబ్బంది సురక్షితంగా విధులు నిర్వహించేందుకు రామా యంపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రేయిన్ కోట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా శానిటేషన్ సిబ్బందికి రేయిన్ కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ లావణ్య మాట్లాడుతూ వర్షాల్లో కూడా పట్టణ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న శానిటేషన్ సిబ్బంది సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం మున్సిపాలిటీ బాధ్యత అని, మరింత ఉత్సాహంగా పనిచేసి రామా యంపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం సిబ్బంది పనితీరును అభినందించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, శానిటరీ ఇన్స్పెక్టర్ వనిత, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. అన్ని వార్డుల్లో వీధి దీపాల మరమ్మతులు, ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరచడం, మురికి కాల్వల శుభ్రత, వీధి కుక్కలు, కోతుల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

# నిధులు కాజేసిన ప్రధానోపాధ్యాయునీపై చర్యలు తీసుకోవాలి

- కాంప్లెక్స్ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఎల్లుపేట ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు.
- సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.
- ఎస్టీయు జిల్లా అధ్యక్షులు అక్కంగారి రాజగోపాల్ గౌడ్.

**మెదక్ జూలై,31(సిరి న్యూస్)**



పాఠశాల కాంప్లెక్స్ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన టేక్మాల్ మండలం ఎల్లుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నరేష్ లు శుక్రవారం జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లుపేట కాంప్లెక్స్ నిధులు, అసిస్టెంట్ సెక్రటరీ సంతకం లేకుండానే డ్రా చేసారన్నారు. అదే విధంగా టీడీఎస్ పేరిట కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయుల నుండి 200 చొప్పున డబ్బులు వసూలు చేసారని ఆరోపించారు.అలాగే ప్రధానోపాధ్యాయుడు జూలై 20 నుండి 25 వరకు ఏ విధమైన సమాచారం లేకుండా పాఠశాల ఇన్చార్జి బాధ్యతలు ఎవరికి అప్పుజెప్పకుండా విధులకు లేదన్నారు.నిధుల దుర్వినియోగం,విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పై సమగ్ర విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మర్యాద పూర్వక భేటీ

- మాజీ సర్పంచ్ మేరెడ్డి పుష్పలతతో భేటీ అయిన మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



**నల్లగొండ జులై 31,సిరిన్యూస్:**

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి నిడమనూరు మాజీ సర్పంచ్ మేరెడ్డి పుష్పలత తో శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. తను మోకాళ్ళ ఆపరేషన్, తన ఆరోగ్య పరిస్థితి గురించి వివరించారు. వారి వెంట జడ్పీ మాజీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా, నిడమనూరు మార్కెట్ చైర్మన్ లు చంద్రశేఖర రెడ్డి, అంకతి సత్యం, యడవల్లి వల్లభ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామేశ్వరీ, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, కొండ శ్రీనివాస్ రెడ్డి, కల్లు పురుషోత్తం రెడ్డి, శంకర్, కరుణాకర్, ఐవిఎస్, దాసు, ఆలుగుబెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ నూతన డిఈ గా దశరథ్



**తూప్రాన్ జులై 31 సిరి న్యూస్**

తూప్రాన్ పట్టణ విద్యుత్ డివిజన్ అధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన డి ఈ దశరథ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయక చర్యలు అందిస్తామని విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తేవాలని డి ఈ దశరథ్ ప్రజలకు సూచించారు డి ఈ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన విద్యుత్ ఉద్యోగస్తులు

# ఫీజుల బకాయి. బీజేపీ లడాయి..

- విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి.
- బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షుడు కందనూరి శ్రీనివాస్ గౌడ్.



**మెదక్ జూలై,31(సిరి న్యూస్)**

విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.40 లక్షల మంది విద్యార్థుల 15 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండె గణేష్,సూచన మేరకు మెదక్ జిల్లాలో పలు కాలేజీలో విద్యార్థుల చేత సంతకాల సేకరణచేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువమోర్చా జిల్లా అధ్యక్షులు కందనూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని కూడా పెట్టుకోలేని దుస్థితిలో ఉందన్నారు. సీఎం గారి వద్దనే విద్యాశాఖ ఉంది కదా మరి విద్యార్థుల యొక్క కష్టాలు మీకు కనిపించడం లేదా?కేజీ టు – పీజీ విద్య,ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అని చెప్పినారు కానీ అన్ని మాటల్లోనే ఉన్నాయి..చేతల్లో చూపించాలని హితవు పలికారు.ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను తీర్చాలని లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయి సతీష్ గౌడ్, జగదీష్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్, పృథ్వీ,తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో ఉద్యోగమే కాదు..

# వ్యాపారమూ చేయొచ్చు!



చాలామంది ఉన్నత చదువులు చదివిన యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తారు. అందుకోసం ఎంతో కష్టపడతారు. కానీ.. అవి కొందరికే దక్కుతాయి. మిగతావారికి అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. దాంతో చదివిన చదువు మరే రంగంలో ఉపయోగపడుతుందా? అని కొత్తగా ఆలోచనలు చేస్తున్నారు నేటి యువత. అందులో ఈమె కూడా ఒకరు. ఉద్యోగం రాలేదని దిగులుపడకుండా.. తనకున్న తెలివితో, ఏదైనా సాధించాలనే పట్టుదలతో వ్యాపారం ప్రారంభించింది. అందులో లాభాల బాట పడుతోంది. ఆమెవరో కాదు.. సూర్యాపేట జిల్లాకు చెందిన కొమ్మనబోయిన యామిని.

**సూర్యాపేట జిల్లాలోని అర్వపల్లి ఆమె స్వస్థలం. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం నుంచి బయోకెమిస్ట్రీలో పీజీ పూర్తి చేసింది. చదువు పూర్తవగానే పోటీపరీక్షలకు రెడీ అయింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే చిరకాల కోరికను నేరవేర్చుకోవాలనుకుంది. కానీ, మరో వైపు ఏదైనా సొంతంగా చేయాలనే ఆసక్తి కూడా ఉండేదట. దాంతో.. ఎలాగూ ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఆలస్యమవుతున్నాయి కదా సొంత వ్యాపారంపై దృష్టి పెట్టింది.**



**భర్త ప్రోత్సాహంతో..**
మామూలుగా ఎవరికైనా ఎన్నో ఆలోచనలు, ఆశలు, కలలు ఉండొచ్చు. కానీ, వాటిని చేయడానికి వెన్నుతట్టి ప్రోత్సహించేవారు కూడా ఉండాలి. అలాంటి సపోర్ట్ యామినికి దొరికింది. ఆమె భర్త డాక్టర్ ప్రేమ్‌చంద్. ఆమె కోరికను నెరవేర్చడంలో భాగమయ్యారు. ఇద్దరూ కలిసి వ్యాపారం గురించి ఎన్నో ఆలోచనలు చేశారు. ఏది చేసినా ప్రత్యేకంగా ఉండాలి అనుకున్నారు. దాంతో ఆమెకి పుట్టగొడుగుల పెంపకం బాగుంటుంది అనిపించింది. అందుకు కారణం కూడా ఉంది. చదువుకునేటప్పుడు ప్రాక్టికల్స్ సమయంలో వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఆమెని ఆకర్షించాయట. నేర్చుకున్న దానికి సార్థకత కూడా ఉంటుందనిపించి ఆ వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు.



**అద్దె ఇంట్లో అగచాట్లు తట్టుకుని..**
ఏడాదిక్రితం రూ.5వేలతో వీటి సాగు మొదలుపెట్టింది. తొలిరోజుల్లో పుట్టగొడుగులు పెరగడానికి ఏర్పాటు చేసిన బెడ్లు పదే పదే పాడయ్యాయి. దీంతో నష్టమొచ్చింది. ప్రతి దశనీ నోట్ చేసుకుంటూ లోపాలను సరిదిద్దుకుంటూ మళ్లీ మళ్లీ ప్రయత్నించింది యామిని. ఫైనల్‌గా విజయం సాధించింది. కానీ తామున్నది అద్దె ఇంట్లో. బెడ్లకు నీరు పడుతుంటే గోడలు తడుస్తాయని యజమాని వాళ్లపై కోపగించేవారు. అయినాసరే అలా జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే సాగు కొనసాగించిందామె. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయడంతో చుట్టుపక్కలవాళ్లే కేజీ రూ.400 వరకూ పెట్టి తీసుకునేవారు. అదిచ్చిన ఆత్మవిశ్వాసంతో తొర్రూరులో సొంతింటికి చేరుకుంది యామిని.
తర్వాత రూ.50వేల పెట్టుబడితో మూడు గదుల్లో పెంపకం ప్రారంభించింది. 250 వరకు బెడ్లు ఏర్పాటు చేసింది. విత్తనాలను బెంగళూరు ఐఐహెచ్‌ఆర్ నుంచి తీసుకొచ్చింది. రేగడి మట్టి, కొబ్బరిపొట్టు, వరి గడ్డి, సున్నం వాడి పాలిథిన్ కవర్లలో పుట్టగొడుగులను పెంచుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే 45 రోజుల్లో పంట చేతికొస్తుంది. అయితే తొలి 21 రోజులు చీకటి గదిలో ఉంచి, మిగిలిన రోజుల్లో గాలి, వెలుతురు అందేలా చూసుకోవాలి. చుట్టుపక్కలవాళ్లే కాదు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారానూ ఆర్డర్లు వస్తున్నాయి ఇప్పుడు. అంతేకాదు.. బెంగళూరు, హైదరాబాద్, వరంగల్ వంటి పట్టణాలకూ పంపుతోందట యామిని. నెలకు రూ.20వేల వరకూ ఆదాయం వస్తోంది అని సంతోషంగా చెప్తోంది యామిని.





**డ్రై మష్రూమ్స్**
మామూలుగా పుట్టగొడుగుల్ని తాజాగానే వంటకు ఉపయోగిస్తుంటాం. అయితే, యామిని ముదిరిన వాటిని ఎండబెట్టి, 'డ్రై మష్రూమ్స్' చేస్తోంది. వీటికి మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువ ఉంటుందట. తనను చూసి చాలామంది మహిళలు వారికీ పుట్టగొడుగుల సాగు నేర్పమని అడుగుతున్నారట. దీనిపై మరింత పట్టు తెచ్చుకోవడానికి బనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి ఇంటర్న్‌షిప్ కూడా చేస్తోందట ఆమె. అది పూర్తయ్యాక శిక్షణ కూడా ప్రారంభించాలనుకుంటోంది. ఆమె కొందరికైనా తన ద్వారా ఉపాధి కలిగించాలనుకుంటోంది. ప్రతి ఒక్కరూ చదువుతోనే ఏదైనా సాధించాలంటే చాలామంది కథ అంతటితో ముగిసిపోయేది. కానీ.. యామినిలాంటి పట్టుదల, స్థిరత్వం, కాంక్ష ఉంటే.. అనుకున్నదే తడవు ఏదైనా ఇట్టే సాధించేస్తారు అనడానికి ఈమె కథే స్ఫూర్తి.




# హార్మోన్లు సమతుల్యంగా..

- ఈ మధ్యకాలంలో చాలామందికి హార్మోన్ల అసమతుల్యత సమస్య వేధిస్తోంది. అయితే, దీనికి కారణం లైఫ్ స్టయిల్ ఛేంజెస్. కాబట్టి మన జీవనశైలిని క్రమబద్ధీకరణలో పెట్టుకుంటే హార్మోన్లు కూడా సమతుల్యంగా ఉంటాయనేది నిపుణుల సలహా. మరి అదెలాగ? అంటే..
- నిద్రలేమి వల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. కాబట్టి రోజుకి కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలి.
- ఒకవేళ హార్మోన్ల అసమతౌల్యత ఏర్పడితే.. వాకింగ్, స్విమ్మింగ్.. లాంటి వ్యాయామాలు చేయాలి. ఇలా చేయడం వల్ల కొద్ది కాలంలోనే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.
- తినే ఆహారంలో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు తగినంత మేర ఉండేలా చూసుకోవాలి. రోజూ రెండుమూడు రకాల కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరలు.. ఎందుకంటే వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలోని ఇన్సులిన్ స్థాయిని సమన్వయపరుస్తుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి, యాపిల్, జామ పండ్లను ఎక్కువగా తినాలి.
- శరీరంలో వివిధ హార్మోన్లు ఉత్పత్తి కావడానికి కొబ్బరి నూనె కూడా ఉపయోగపడుతుంది. అంతేకాదు.. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకుంటే బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది.
- శరీరంలో హార్మోన్ల ఉత్పత్తికి, వివిధ కణాలు తిరిగి నిర్మితమవడానికి కొవ్వులు ఉపయోగపడతాయి. ఈ క్రమంలో వెజిటబుల్ ఆయిల్స్‌లో పాలీశ్యాచురేటెడ్ కొవ్వులు అధిక మొత్తంలో ఉంటాయి.
- రసాయనాలు, క్రిమి సంహారక మందులు, ప్లాస్టిక్ మొదలైన వాటిలో విష పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి సాధ్యమైనంత వరకు ఇలాంటి వాటిని వాడకపోవడమే బెటర్.
- పదే పదే కాఫీ తాగకూడదు. ప్రత్యేకించి గర్భవతిగా ఉన్నప్పుడు కాఫీ తాగితే కొన్ని సందర్భాల్లో అది ఆరోగ్యం పైన దుష్ప్రభావం చూపించొచ్చు.
- హార్మోన్లు సమతులంగా ఉంటే శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. అంతేకాకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలూ దరిచేరవు.

# నైట్ డ్యూటీ చేస్తున్నారా?



నైట్ షిఫ్టులు చేస్తే జరిగే ప్రమాదలను తెలియజేస్తూ వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఓ జర్నల్‌ని ప్రచురించారు. వరుసగా మూడు రోజులు నైట్ షిఫ్ట్ చేయడం ద్వారా మధుమేహం, స్థూలకాయం ఇతర జీవక్రియ రుగ్మతల బారిన పడతారట.

**వీటిపై ప్రభావం..**
మెదడు పనితీరుసైతం మందగిస్తుంది.
హృదయ స్పందనలు క్రమం తప్పుతాయి.
జీవ సమతుల్యత దెబ్బతింటుంది.
రక్తంలో గ్లూకోజ్ నియంత్రణలో ఉండదు.
బీపీ, గుండె జబ్బులు వచ్చి..
చివరికి హార్ట్ ఎటాక్‌కి దారి తీయవచ్చు.

పరిశోధకులలో ఒకరైన ప్రొఫెసర్ హన్స్ వాన్ డొంగెన్ నైట్ షిఫ్టుల వల్ల కలిగే తీవ్ర పరిణామాలను చెప్పారు.శరీరంలో ప్రొటీన్ లయలను అస్తవ్యస్తంగా మార్చడానికి వరుసగా మూడు రాత్రి షిఫ్టులు సరిపోతాయని, ఇది దీర్ఘకాలిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. పరిశోధన బృందం రక్త నమూనాలను ఉపయోగించి శరీర రోగనిరోధక వ్యవస్థ, గ్లూకోజ్ నియంత్రణకు సంబంధించిన కీలకమైన ప్రొటీన్‌లను గుర్తించింది. కొన్ని ప్రొటీన్‌లు నైట్ షిఫ్ట్‌ల ద్వారా ప్రభావితం కానప్పటికీ, వాటి లయల్లో గణనీయమైన మార్పులను సంభవించాయి.



కాబట్టి మొత్తానికి చెప్పేదేంటంటే.. నైట్ షిఫ్ట్ డ్యూటీలు చేసేవారు ఆరోగ్యకర ఆహారం తీసుకుంటూ, పగటిపూట సరిపడే నిద్ర పోవాలని చెప్తున్నారు. వ్యాయామం కూడా చేస్తే ఇంకా బెటర్ అని పరిశోధకులు చెప్పారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.